తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
13 జనవరి 2026
పేజీలు : 8
Follow :


## యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియడారు.సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అన్న వివేకానందుని పిలుపు నేటి తరం యువతకు దిక్సూచి అని కొనియాడారు. విదేశాల్లో సైతం భారత దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన ఆయన ధైర్యం, ఆత్మ విశ్వాసం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.తక్కువ మిగతా 2లో

## ఏదులాపురంలో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

వార్తా లోపలి పేజీలో




### టీపీటీఎల్ఎఫ్ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



9లో

## వడ్డీ కోరల్లో.. చండూరు.. చితికిపోతున్న బతుకులు..!

వార్తా లోపలి పేజీలో

### ఫుట్ పాత్ వ్యాపారులు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే

## కఠిన చర్యలు తప్పవు

- పట్టణ ఎస్ఐ శ్యాంప్రసాద్..
- వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన పట్టణ పోలీస్ బృందం..



**భద్రాచలం జనవరి 12 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకుంటున్న పండ్ల, పూల చిరు వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులకు ఇబ్బందులు కలిగించకుండా నిబంధనల ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాపారాలు మిగతా 2లో

### చెరువుల సహజత్వాన్ని సర్వ నాశనం చేస్తున్న

## చేపల కాంట్రాక్టర్లు

- రంగనాయకుల చెరువులో విషపూరిత గడ్డి మందు స్ప్రే
- మాడిపోయిన తామర మొక్కలు,పుష్పాలు
- చెరువు ఆయకట్టు వరి పంట నాశనం



**పెనుబల్లి, జనవరి 12(జనంసాక్షి)** మత్స్యకారుల సొసైటీల బినామీలైన చేపల పెంపకం కాంట్రాక్టర్లు చెరువుల సహజత్వాన్ని సర్వనాశనం చేస్తున్నారు. చేపల పెంపకం పేరుతో కాంట్రాక్టర్లు చెరువుల్లోని మృత జంతువుల,కోళ్ల వ్యర్థ పదార్థాలను కలుపుతూ చెరువులను కలుషితం చేస్తున్నారు. దీంతో చెరువుల్లో పెరిగే మొక్కలు,జీవరాసులు మరణిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం - కొత్త కారాయి గూడెం గ్రామాల మధ్య ఉన్న రంగనాయకుల చెరువులో ప్రభుత్వం ద్వారా చేప పిల్లల విత్తనాలను పొందే మత్స్యకారుల సొసైటీ సభ్యులు చేపలు పెంచుకొని జీవనభృతిని పొందాలి. కానీ, సొసైటీ సభ్యులు చేపల కాంట్రాక్టర్లకు చెరువులను లీజుకి ఇవ్వడంతో జరగాల్సిన నష్టమంతా జరిగిపోతుంది. చాపల పరిమాణం త్వరితగతిన పెంచేందుకు కాంట్రాక్టర్లు కృత్రిమ ఎరువులతో పాటు చెరువుల్లో అత్యంత గాఢతగల విష రసాయనాలను కూడా వెదజల్లుతున్నారు. చెరువుల్లో సహజ సిద్ధంగా పెరిగిన తామర పుష్పాల తీగలను చంపేందుకు గడ్డి మందులను పిచికారి చేస్తున్నారు. డ్రోన్ సహాయంతో గడ్డి మందులు స్ప్రే చేసే సమయంలో చెరువు చుట్టూ ఉన్న వరి పొలాల్లో గడ్డి మందు పడుతుంది. చెరువుల్లే పెరిగే మొక్కలు, జీవరాసులు వల్ల చెరువులోని నీటికి స్వచ్ఛత పెరుగుతుంది. కాంట్రాక్టర్ల చర్యల వల్ల నీరు కలుషితమై పంట పొలాల సాగుకు కూడా ఉపయోగపడకుండా అవుతుంది. విషపూరితమైన ఈ నీటిని పశువులు కూడా ఈ తాగడం కుదరదు.రంగనాయకుల చెరువు కింద సాగయ్యే సుమారు రెండు వందల ఎకరాల వరి పొలాల్లో పంట మాడి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్ప్రే చేసే మందులు మిగతా 2లో

## బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కాలం అవినాష్, కోదాడకు చెందిన రవీంద్ర లు బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. మొదటి బహుమతి సాధించారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో జరిగిన పలు షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 10, 11వ తేదీలలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మిగతా 6లో

# అధైర్య పడకండి అండగా ఉంటాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- మిత్ర షోరూం కార్మికులు సమ్మెకు సంఘీభావం

**ఖమ్మం రూరల్, జనవరి 12 (జనంసాక్షి):** అధైర్య పడవద్దు మీ సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలోని మిత్ర కార్ షోరూమ్ ఎదుట కార్మికులు, ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. దీనికి సిపిఐ జిల్లా సమితి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలను చేసి సాధించిందన్నారు. కానీ ప్రస్తుత అధికార పాలకులు వీటిని నిర్వీర్యం చేస్తూ కార్మికుల పొట్ట ధ్వజమెత్తారు. వాస్తవానికి కార్మిక హక్కుల నిబంధనల ప్రకారం షోరూం ఎత్తివేయడం కుదరదని, అయినప్పటికీ ఈ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే పెండింగ్, వేతనం, బోనస్ ,ఇన్సెంటివులు, గ్రాటివిటీ చట్టబద్ధంగా వెంటనే చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు . అలాగే ఉద్యోగులందరికీ ఉపాధి కల్పించాలన్నారు.



లేనిపక్షంలో కార్మికుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

వయస్సులోనే ఎక్కువ విజయాలు సాధించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్వామి వివేకానంద ఆలోచనలకు అనుగుణంగా వారు చూపిన మార్గాలలో నడుస్తూ యువత ఆసక్తి ఉన్న రంగాలలో వినూత్నంగా ఆలోచించి దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మ దినోత్సవంను జాతీయ యువజన దినోత్సవగా జరపటం సంతోషమని, అతి చిన్న వయసులోనే భారతదేశ ఔనత్యాన్ని విదేశాలకు తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. భారతదేశంలో 60 శాతానికి పైగా యువతే ఉన్నారని,యువత భారతదేశానికి గొప్ప వనరులు అని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే భారతదేశం ప్రపంచ దేశాల్లో మొదటి స్థానానికి చేరుకుంటుందని అన్నారు. జిల్లాను నేర రహిత సూర్యాపేటగా తీర్చిదిద్దేందుకు యువత అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య,మాజీ మన్సిపల్ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, వివేకానంద ఉత్సవ కమిటీ చైర్మన్ నాగార్జున, కార్యదర్శి ప్రభాకర్, సభ్యులు, పుర ప్రముఖులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# కీసర కేశవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగిలేటి

**చంద్రుగొండ, జనవరి 12 (జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేసరి సీతారాంరెడ్డి దశదినకర్మలకు హాజరై ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను సమీప బంధువు రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులు కీసర సీతారాంరెడ్డి భార్య లక్ష్మి కాంతమ్మను కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ములకలపల్లి నాయకులు అంజి, చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, సారేపల్లి శేఖర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సహజత్వాన్ని సర్వ నాశనం చేస్తున్న చేపల కాంట్రాక్టర్లు





గాలి వాటానికి పంటపొలాల్లో పడు తున్నాయని ఫిర్యాదు చేస్తున్నారు. మండలంలో చెరువులను కొంతమంది బడా కాంట్రాక్టర్లు బినామి పేర్లతో అక్రమ మార్గంలో చాపలు పెంచుతూ దనార్జనే ధ్యేయంగా సహజ సిద్ధంగా ఉండాల్సిన చెరువులను నాశనం చేస్తూ, చెరువులోని త్రాగు, సాగునీటిని కలుషితం చేస్తున్నారు.

**మత్స్యశాఖ కనుసన్నల్లోనే చెరువులను సర్వనాశనం**

కాంట్రాక్టర్ల వద్ద లంచాలకు అలవాటు పడి మత్స్య,ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో చేపల పెంపకం దారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై చెరువులు కింద వరి పొలాలు కోతల సమయంలో చేపలు పట్టే నెపంతో అనధికారకంగా చెరువులోని నీటిని వెళ్ళగొట్టడంతో పాటు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు,తాగునీటిని చెరువుల్లో నింపకుండా అడ్డుకుంటున్నారు. పంట పొలాలకు నీరే కాకుండా మూగజీవులైన పశువులకు కూడా నీరు దొరక్కుండా చేస్తున్నారు. పాడైపోయిన వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలని, రంగనాయకుల చెరువు మత్స్యకారుల సొసైటీని రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి సహజ సిద్ధంగా ఉండే చెరువును కాపాడాలని రంగనాయకుల చెరువు ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఫుట్ పాత్ వ్యాపారులు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

కొనసాగించాలని, ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్సై శ్యాంప్రసాద్ చిరు వ్యాపారులను ఆదేశించారు. సోమవారం పట్టణ సిఐ నాగరాజు ఆదేశానుసారం ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా ఉన్న పండ్ల దుకాణాల యజమానులకు, వర్కర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పండ్లు, పూలు కొనుగోలు చేసుకునే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డు ప్రక్కన నిలిపే విధంగా వ్యాపారులే సూచనలు చేయాలని అన్నారు. ఫుట్ పాత్ పై నడిచే పాదాచారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత తమపైనే ఉందని స్పష్టం చేశారు. భద్రాచలంలో అంతకంతకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఫుట్పాత్ వ్యాపారులు రోడ్లను ఆక్రమిస్తే వాహన దారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని అన్నారు. ఫుట్పాత్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమించి రోడ్లమీదకు వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులకు ఫుట్పాత్ వ్యాపారులు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని వారి సూచనలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు.

# ప్రజాభీష్టం మేరకే అభివృద్ధి పనులకు శ్రీకారం

- వార్డుల అభివృద్ధితోనే గ్రామాభివృద్ధి సాధ్యం
- సర్పంచ్ మందా నాగరాజు



**బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల అభీష్టం మేరకే బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. సోమవారం పంచాయతీ పరిధిలోని రామాలయం పరిధిలోని వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా నాగరాజు మాట్లాడుతూ పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించినప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంన్నారు. తద్వారా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందుతుందని ఆయనన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామని ఆయన తెలిపారు. ప్రతి వార్డుల్లో ప్రతి సోమవారం నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు పాలకమండలి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారం తో ఈ పంచాయతీని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుండె వెంకన్న, పాలక మండల సభ్యులు రామకృష్ణ, కేసుపాక ప్రవళిక, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్ కుమార్, పాషా, పుట్టి లక్ష్మీనారాయణ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లౌకికశక్తులతోనే ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణల్

- ఉద్యమ స్ఫూర్తితో మరో వందేళ్లు ముందుకు..
- సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి..
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా..

**బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- నానాటికి ఖూనీ అవుతున్న ప్రజాస్వామ్యం, అభాసుపాలు అవుతున్న రాజ్యాంగ పరిరక్షణ లౌకిక శక్తులతోనే సాధ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక సిపిఐ కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం మువ్వ వెంకటేశ్వర రావు (లడ్డా) అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాబీర్ పాష మాట్లాడుతూ అంతరాలు లేని సమసమాజ స్థాపనే సిపిఐ ధ్యేయమని చెప్పారు. 1925లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ ఆ దిశగా పయనిస్తూ నూరేళ్లు పూర్తి చేసుకుందని, రానున్న మరో వందేళ్లు కూడా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు. దేశంలో మత ఛ్చాందసవాదం హెచ్చు మీరుతోందని, కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని వినాశనం వైపు



నడిపిస్తుందన్నారు. అంతరాలు లేని సమాజం ఏర్పడాలంటే కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమని ఇందుకు ప్రతి కమ్యూనిస్టు పాటుపడాలని కోరారు. సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని ఈనెల 18న ఖమ్మం కేంద్రంగా ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, జిల్లా నలుమూలల నుండి శత వసంత ఉత్సవ ముగింపుకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వీశంశెట్టి, పూర్ణచంద్ర రావు, కమటం వెంకటేశ్వర్లు, ఉప్పు శెట్టి రాహుల్, ఫహీమ్, ఉదయ భాస్కర్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల పై అధికారులకు నిఘా పెట్టాలి

## ○ బీజేపీ మండల అధ్యక్షులు సాయి శ్రీను



**బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్రాంతి పండుగ వేళ అసాంఘిక కార్య కలాపాలకు అడ్డుకట్ట వేయాలని, ముఖ్యంగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల గుండా కోడిపందాలకు వెళ్లే వారిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సాయి శ్రీను డిమాండ్ చేశారు. పండుగ ముసుగులో సాగే జూదాలు, కోడిపందాల వల్ల సామాన్య ప్రజలు, యువత పెడదోవ పట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని, బూర్గంపహాడ్ మండల కేంద్రం ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు ఆనుకుని ఉండటంతో ఇక్కడి ప్రధాన రహదారుల గుండా పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున ఏపీకి తరలివెళ్లే అవకాశం ఉందని ఆయనన్నారు. వాహన తనిఖీలు మండలంలోని ప్రధాన కూడళ్లు, చెక్ పోస్టుల వద్ద పోలీసులు నిరంతరం వాహన తనిఖీలు చేపట్టాలని కోరారు. కోళ్లు, పందాల సామాగ్రిని తరలించే వాహనాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పండుగ అంటే సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి కానీ, ఇలాంటి జూదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతాయని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సాయి శ్రీను అభిప్రాయపడ్డారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని ఆయన పోలీస్ వారిని కోరారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం. జనవరి 12 (జనంసాక్షి):** తెలంగాణ రజక వృత్తిదారుల మండల కన్వీనర్ రాచకొండ రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ (2026)ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మిలింగస్వామి, సర్వేలు సర్పంచ్ చిలక రాజు చందనరాజు, వాయిలపల్లి సర్పంచ్ ఐతరాజు సరళ చంద్రయ్య, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్ రెడ్డి, చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాయులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్, వార్డ్ మెంబర్ బల్గూరి శివ, చెల్మ ముత్యాలమ్మ దేవాలయ కార్యదర్శి



పున్నం యాదగిరి, రజక సంఘం నాయకులు ఏపూరి గోపాలు,బాతరాజు సాయిలు,రాచకొండ జంగయ్య రాచకొండ స్వామి, రాచకొండ లింగస్వామి , మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ మరియు చిలువేరు అంజయ్య,బద్దుల మురళి,భానువోతు కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025- 26 సన్నాక సమావేశం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్

**భువనగిరి, జనవరి 12(జనంసాక్షి)** ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025- 26 సన్నాక సమావేశం స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలిలో క్రీడలు ఒక భాగం. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాదు, మానసిక సమస్యలను దూరం పెడుతాయి, ఖేలో ఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో క్రీడాపోటీలు నిర్వహించాలన్న పిలుపు మేరకు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు మరియు రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 'ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహెత్సవం - 2025-2026' నిర్వహించాలని తలపెట్టారు. ఈ క్రీడోత్సవాల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ, మండల కేంద్రాల్లో వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అవుతుంది. మొదటి దశ మండలాలలో నమోదు చేసుకున్న టీంలను అసెంబ్లీ స్థాయిలో క్రీడావారిగా డ్రా తీసి పోటీలు నిర్వహించబడును. నాలుగు క్రీడలను అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు విభిన్న మండలాల్లో నిర్వహించబడును. మొదటి మరియు రెండవ స్థానం పొందిన జట్లకు బహుమతులు ఇవ్వబడును. మొదటి స్థానం పొందిన టీంను పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత పొందుతారు.రెండవ దశ ప్రతి క్రీడలో అసెంబ్లీ స్థాయిలో మొదటి స్థానం పొందిన టీంల నుండి (మొత్తం 7) డ్రా



తీసి పార్లమెంట్ స్థాయిలో పోటీలు నిర్వహించబడును. మొదటి మరియు రెండవ స్థానం పొందిన టీంలకు బహుమతులు ఇవ్వబడును.బహుమతి ప్రదానోత్సవం అసెంబ్లీ స్థాయిలో మొదటి మరియు రెండవ స్థానం పొందిన టీంలకు, అదేవిధంగా పార్లమెంటు స్థాయిలో మొదటి మరియు రెండవ స్థానం టీంలకు ఒకేసారి పార్లమెంటు కేంద్రంలో బహుమతులు ప్రదానం చేయబడును.ఈ నెల 11 జనవరి నుండి 17 వరకు మండల పట్టణ కేంద్రాల్లో టీంల నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుంది కావున యువత నైపుణ్య అభివృద్ధికి అడుగు వేయండి ఈ క్రీడా వేదికను వినియోగించుకోండి ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం భువనగిరి మరియు ఆలేరు అసెంబ్లీ కోఆర్గనేజర్లు పడాల శ్రీనివాస్, ఒట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పట్నం కపిల్, దయ్యాల కుమారస్వామి, రాజపేట సర్పంచ్ కోయ మధు, బిజెపి నాయకులు పట్నం శ్రీనివాస్, మేడి కోటేష్, ఆకుతోట రామకృష్ణ, కట్కమోజు ఉషా కిరణ్ , వెంకటేష్, పేరపు ఆనంద్, బీరు సురేష్ ,మలేయాలా భారత్ ,తలపాలి రాజు, దేశాపండు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత

## ○సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం, జనవరి 12 (జనంసాక్షి)** ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్ కు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారైన ప్రొద్దుటూరు మంగమ్మ కు .60,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ॥60,000/- మంజూరు చేయించడం జరిగిందని, పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేద ప్రజలకు తామ ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. తుమ్మల



యుగంధర్ నాయకత్వంలో ఖమ్మం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాల అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓ బి సి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు తొగరు భాస్కర్, దయ్యాల నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, మరాటి బీరేష్, జెట్ట కృష్ణయ్య, దేవర వెంకన్న, కాటం కొమురయ్య , వట్టికూటి ఉమాదేవి , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, ఎ ఎం సి డైరెక్టర్ భోజెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోటయ్యాగూడెం క్రికెట్ సమరం

## ○ విజేతగా సి.డి.ఆర్ (చండూరు) యూత్
## ○ జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో సత్తా చాటిన సి.డి.ఆర్ జట్టు
## ○ విజేతలకు రూ. 40 వేల నగదు బహుమతి అందజేత

**చండూరు జనవరి 12 (జనంసాక్షి)** నల్గొండ జిల్లా చండూరు మండలం కోటయ్యాగూడెం గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్కంఠభరితంగా ముగిసింది. క్రీడాకారుల పోటాపోటీ నడుమ జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సిడిఆర్ (చండూరు) యూత్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఘనవిజయం సాధించింది. హోరాహోరీగా సాగిన తుది పోరులో ప్రత్యర్థి జట్టుపై పైచేయి సాధించి, టోర్నమెంట్ విజేతగా నిలిచిన సిడిఆర్ యూత్ జట్టుకు ప్రథమ బహుమతిగా బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) సమకూర్చిన రూ. 40,000 నగదు మరియు ట్రోఫీని నిర్వా హకులు అందజేశారు. అలాగే, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ద్వితీయ బహుమతిని గుండ్రపల్లి సర్పంచ్ ఉజ్జిని శిరీష అనిల్ రావు అందజేశారు.ఈ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో కురుపాటి సుదర్శన్, బోడ శ్రీకాంత్, కారింగ్ రవీందర్, సంగెపు శివ, భీమనపల్లి ముత్యం తదితరులు పాల్గొని విజేతలను ప్రత్యేకంగా



అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు కేవలం వినోదానికే కాకుండా శారీరక, మానసిక దారుఢ్యా నికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. భారీ నగదు బహుమతిని, ట్రోఫీని గెలుచుకున్న ఆనందంలో సి.డి.ఆర్ యూత్ సభ్యులు సంబరాలు చేసుకున్నారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కోట య్యాగూడెం క్రీడా మైదానం సందడిగా మారింది.

# శ్రీ చెన్న గిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ ఆర్థిక సహాయం

**సంస్థాన్ నారాయణపురం. జనవరి 12. (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ చెన్నగిరి లక్ష్మీనరసింహస్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి ఆటో కార్మికుడు కోర్ర నాను కుమారుడు కోర్ర ఓం గణేష్ ఆసుపత్రి ఖర్చులకోసం శ్రీ చెన్న గిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆటో ట్రాలీ



అసోసియేషన్ కలిసి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జనగాం అంజయ్య, అధ్యక్షులు వడ్డేపల్లి రాములు, ఉపాధ్యక్షులు చిలివేరు నరసింహ, చింతకింది వీరయ్య,చెదురువెల్లి యాదగిరి,కోశాధికారి చింతకింది నరసింహ,ఎస్కే గౌస్ పాషా,దుర్గం అశోక్,కొన్ రెడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో అంబరాన్నంటిన
# సంక్రాంతి సంబరాలు

**కల్లూరుజనవరి 12 (జనంసాక్షి)**

కల్లూరు పట్టణం నేడు పండుగ శోభతో కళకళలాడింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సౌజన్యంతో మార్కెట్ యార్డ్ వేదికగా నిర్వహించిన సంకురాత్రి సంబరాలు వేడుకల్లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు.



**సంప్రదాయ ముగ్గుల పోటీలు : మహిళల ఉత్సాహం**

కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్‌లో మహిళలకు నిర్వహించిన సాంప్రదాయ రంగవల్లుల పోటీల లో భారీగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల కలర్స్ తో ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. . మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులను ఎమ్మెల్యే రాగమయి పలువురు అధికారులు ప్రజాప్రతి నిధులు స్థానిక మహిళలతో కలిసి ఆసక్తిగా వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజ లందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేసి, వారి లోని సృజనాత్మకత కళా నైపుణ్యాన్నిఅభినందించారు. ఇదే తరుణంలో ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే మహిళలతో కలిసి ఉత్సాహం గా గడిపారు. భోగిమంటల వద్ద మహిళలతో కలిసి ఆటపాటల్లో పాల్గొని, పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈ సంక్రాంతి కొత్త వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్ ఐడి హరిత, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సి డి సి చైర్మన్ కష్టాల నరేంద్ర, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పసుమర్తి చంద్రరావు, మట్టా రామకృష్ణ, భాగం ప్రభాకర్ చౌదరి, పో ట్రు అర్జున్ రావు, ఆలకుంట నరసింహారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బొల్లం రామారావు, జంగం నరసింహారావు, ఉబ్బన రాంబాబు, నల్లగట్ల పుల్లయ్య, రాజబోయిన శ్రీను, బయర్ల కాంతారావు, పెద్ద బోయిన శ్రీను, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంగనవాడి టీచర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 'కిట్స్' లో అంబరాన్నింటిన సంక్రాంతి సంబురాలు

**కోదాడ, జనవరి 12(జనంసాక్షి);**

కోదాడలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో విద్యార్థినులు సంక్రాంతి సంబరాలను ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ, సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు రంగవల్లులని, పండుగల ద్వారా మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉండాలన్నారు. ఈ సందర్బంగా విద్యార్థినులు అ రంగు రంగుల, రంగ వల్లులను అలంకరించి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల ముగ్గులను అందంగా వేశారు. కళాశాల లో జరిగినటువంటి సంక్రాంతి సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ఆట పాటలతో పతంగులను ఎగరవేశారు. ముగ్గుల పోటీలో విజేతలకు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి సుస్మిత,రెండవ బహుమతి శరణ్య,మూడవ బహుమతి అనూష అందుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగిసిన అష్టాక్షరీ సహిత సుదర్శన నారసింహ హోమం

**హాలియా, జనవరి 12 జనంసాక్షి:**

హాలియా స్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రం లో ధనుర్మాసం పురస్కరించుకొని గత 207 రోజులుగా నిర్వహించిన అష్టాక్షరి సహిత శ్రీ సుదర్శన నారసింహ హోమం సోమవారం మహా పూర్ణహుతి ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం నవ కలశ ప్రతిష్ట, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం , మూర్తి కుంభ ఆవాహన, శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవరులకు పంచామృత అభిషేకము , మహా కుంభ ప్రోక్షణ, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. పితా వెంకటేశ్వరరాజు, మనాది రవీందర్, నామోజు లింగాచారి, చీనా నాయక్, అనిల్, అరుణ , వరలక్ష్మి, చంద్రకళ, లావణ్య , చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న టీడబ్ల్యూజెఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా 4వ మహాసభను ఈనెల 23న జిల్లా కేంద్రంలో నిర్వహించ ్నున్నట్లు ఫెడరేషన్ జిల్లా అడ్ హక్ కమిటీ నాయకులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘం మహాసభలు జరుగు తున్నాయని,అందులో భాగంగా ఈ నెల 23న సూర్యాపేట జిల్లా మహాసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలైన అక్రెడిటేషన్లు, ఇండ్లు,ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, ఉచిత బస్ పాస్ తదితర డిమాండ్ల సాధనకు టీడబ్ల్యూజెఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. తమ సంఘం చేస్తున్న పోరాటాలకు జిల్లాలోని జర్నలిస్టులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో కన్వీనర్లు ముషం హరిప్రసాద్, లింగాల సాయిబాబా, నందిపాటి సైదులు, శ్రీరాముల కృష్ణ, తాందార్ పల్లి శ్రీనివాస్, గూడపూరి ప్రభాకర్, పాల్వాయి అజయ్, పి.సతీష్, ఎస్.సైదులు తదితరులు పాల్గొన్నారు.




- ○అసలు కంటే వడ్డీయే భారమై.. ఆస్తులు అమ్ముకుంటున్న జనం
- ○చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

**చండూరు జనవరి 12 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందో.. లేదో... తెలియదు కానీ, అక్రమ వడ్డీ వ్యాపారం మాత్రం ఇక్కడ మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతోంది. పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలే పెట్టుబడిగ సాగుతున్న ఈ దందాలో ఎంతోమంది సామాన్యుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయి. చండూరు నడిబొడ్డున యథేచ్ఛగా సాగుతున్న వడ్డీ దందాపై అధికారులు మౌనం వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**అవసరమే వాళ్ళ ఆయుధం:**

కుటుంబ పోషణ కోసమో.... అనారోగ్య సమస్యల వల్లనో.... పిల్లల చదువుల కోసమో... చేతులు చాచే సామాన్యులను ఈ వడ్డీ వ్యాపారులు టార్గెట్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి లైసెన్సులు లేకుండా... 'మీటర్ వడ్డీ', 'గిర్రు వడ్డీ', 'రోజువారీ వడ్డీ'ల పేరుతో ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు. రూ. 10 కి, రూ. 20 కి వడ్డీలు వసూలు చేస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు.

**చితికిపోతున్న కుటుంబాలు:**

తెచ్చిన అప్పుకు వడ్డీలు కట్టడానికే సామాన్యుడి సంపాదన సరిపోవడం లేదు. అసలు తీరడం అటుంచి, వడ్డీల భారం పెరిగిపోయి.. చివరకు ఉన్న ఇల్లు, జాగలు, పొలాలు అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించింది. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక, పరువు పోతుందన్న భయంతో ఎంతోమంది మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. ఈ అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలకు కుటుంబాలే చిన్నాభిన్నమవుతున్నాయి.

**నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం:**

మున్సిపాలిటీ పరిధిలో ఇంత అన్యాయం జరుగుతున్నా, పోలీస్ మరియు రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడం శోచనీయం. బాధితులు భయంతో ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోవడాన్ని సాకుగా చూపకుండా, అధికారులు ×సుమోటోగా× స్పందించాల్సిన అవసరం ఉంది. లైసెన్సు లేని వ్యాపారులపై నిఘా పెట్టాలి. వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే, భవిష్యత్తులో చండూరులో ఆత్మహత్యల పరంపర కొనసాగే ప్రమాదం ఉంది అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**ఇప్పటికైనా కళ్లు తెరవాలి:**

అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ వడ్డీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి. స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పేదలను పీడిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేదంటే, చండూరులో పేదవాడు బతకడమే కష్టంగా మారుతుంది.



## స్వచ్ఛ భారత్ -స్వచ్ఛ తాజ్ పూర్

**భువనగిరి రూరల్, జనవరి 12 (జనంసాక్షి)**

స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ తాజ్ పూర్ లక్ష్యంగా తాజ్ పూర్ గ్రామంలో సుమారు క్వింటాలు చెత్త మోయగల తడి చెత్త -పొడి చెత్త ట్రాలీ చెత్త డబ్బాలను (డస్ట్ బిన్ )గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ , ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఈ రోజు ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఈ చెత్త డబ్బాలను (డస్ట్ బిన్ )గ్రామంలో చెత్త సేకరణ వాహనం తిరగడానికి ఇబ్బంది గా ఉన్న గల్లీలలో, జనం ఎక్కువగా ఉండే చౌరస్తా లలో అధిక చెత్త జమయ్యే ప్రదేశాలలో ఉంచడానికి నిర్ణయించడమైనది.. కావున గ్రామ ప్రజలు తడి చెత్త -పొడి చెత్త ను సూచించిన డబ్బాలలో వేయవలెను.వాటిని వినియోగించు కోకుండా నిర్లక్ష్యం గా ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం వేసినచో సీసీ కెమెరా ల ద్వారా పరిశీలించి వారికి గ్రామపంచాయతీ 500/-నుండి 1000/- వరకు జరిమానా వేయాలని నిర్ణయించడమైనది.. కావున గ్రామప్రజలు సహకరించి గ్రామాన్ని పరిశుభ్రత లో అగ్ర స్థానంలో ఉంచగలరని సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, యువత, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కాకునూరి బాలమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే జయవీర్ నివాళి

### పాడే మోసిన ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి



**హాలియా, జనవరి 12 జనంసాక్షి:**

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీ అనుముల గ్రామానికి చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ, అనుముల మాజీ సర్పంచ్,హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి పెద్ద నారాయణ గౌడ్, చిన్న నారాయణ గౌడ్, వెంకటేశం గౌడ్ మాతృమూర్తి కాకునూరి బాలమ్మ శనివారం సాయంత్రం మృతిచెందింది.బాలమ్మ పార్థివదేహాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ సోమవారం సందర్శించి పూలమాలలు అర్పించారు.అనంతరం పాడె మోసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కన్నీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను

## ఆవిష్కరించిన సిఐ ముత్తు లింగయ్య



**పెనుబల్లి, జనవరి 12 (జనంసాక్షి)**

యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, సమాజంలో పెరుగుతున్న చెడు అలవాట్లకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కన్నీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ? సీజన్ 1 పోస్టర్‌ను సీఐ ముత్తు లింగయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, యువత బెట్టింగ్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ రాష్ట్రస్థాయి డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను 6 ఓవర్ల నాకౌట్ విధానంలో నిర్వహించనుండగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 60 జట్లు పాల్గొననున్నాయి. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచే జట్టుకు రూ.40,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ, రన్నర్స్‌అప్ జట్టుకు రూ.20,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ అందజేయనున్నారు. అదనంగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్ అవార్డులు అందించి ప్రతిభావంతులైన క్రీడా కారులను ప్రోత్సహించనున్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మట్టా రాగమయి





**కల్లూరు జనవరి 12(జనం సాక్షి)**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి స్పష్టం చేశారు. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను రెవెన్యూ అధికారులు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల గృహాలకు వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొంతమంది లబ్ధిదారులకు కల్లూరు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో , ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని , సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పులి సాంబశివుడు, , కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సంతానం వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ,మున్సిపల్ కమిషనర్ మేడూరి రామచంద్రరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జంగం నరసింహారావు, ఉబ్బన రాంబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాజీ భాయ్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు మున్సిపాలిటీ తుదిఓటర్ల జాబితా విడుదల

**కల్లూరు జనవరి 12(జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్రరావు సోమవారం నాడు ముసాయిదా ఓటర్ల తుది జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదు కాగా . ఓటర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించడమే లక్ష్యంగా, ఓటర్ల జాబితాలో వచ్చినటువంటి అభ్యంతరాలను పరిశీలించి ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధి లోని 20 వార్డులకు, 40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఓటర్ల వివరములు మొత్తం 18,866 ఓటర్లలో మహిళలు 9,785 మంది పురుష ఓటర్ల 9,081 ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్ , డేటా ఎంట్రీ ఆపరేటర్లు,బిల్ కలెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాలమ్మ మృతి పట్ల

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి నివాళి

హాలియా, జనవరి 12 జనం సాక్షి:.

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీ అనుముల గ్రామానికి చెందిన మాజీ హాలియా మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ తల్లి కాకునూరి బాలమ్మ అనారోగ్యంతో మృతిచెందింది.బాలమ్మ పార్థివదేహాన్ని ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి సందర్శించి పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ హాలియా మున్సిపల్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు ఏడవల్లి నరేందర్ రెడ్డి, మాజీ యం.పి.పి అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ నల్లగొండ జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, బొడ్డుపల్లి మురళి, జానీ, రాంబాబు, ఉద్యమ నాయకులు మధుచారి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా



**చౌటుప్పల్ జనవరి 12 (జనంసాక్షి )**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ధర్మోజి గూడెం గ్రామాన్ని కోతుల బెడద నుంచి పూర్తిగా సంరక్షిస్తానని ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టుకున్నారు ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ. సర్పంచ్ గా తాను ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే కోతులను గ్రామం నుంచి తరలించేందుకుగాను తన సొంత నిధులు రూ.1లక్ష విరాళంగా అందజేశారు. ఆ మాటకు కంకణ బద్ధులై కోతులను పట్టే వాళ్ళను రప్పించారు. సోమవారం ఉదయం నుంచి కోతులు పట్టేందుకు బోనును ఏర్పాటు చేశారు. గ్రామంలోని కోతులు ఒక్కొక్కటిగా ఆ బోనులోకి చేరుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ కోతుల బెడద నుంచి గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తానని ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చానన్నారు. తన మొదటి ప్రాధాన్యత గ్రామాన్ని కోతుల బెడద నుంచి రక్షించడమేనన్నారు. కోతులు పట్టేవారు సోమవారం ఉదయం గ్రామానికి వచ్చారని, వాళ్లు ఏర్పాటు చేసిన బోనులో కోతులు ఒక్కొక్కటిగా వచ్చి చేరుతున్నాయన్నారు. త్వరలోనే గ్రామంలో కోతుల సమస్య లేకుండా చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, కోతులను పట్టించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, పిసాటి దామోదర్ రెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, జీడిముడ్ల కొండల్, చెన్నోజు విజయ్ చారి, కొంతం వెంకట్ రెడ్డి, గునుగంటి సాయి తేజ, పగిళ్ల అమర్ నాథ్ రెడ్డి, రాచకొండ వెంకటేశం, గుర్రం యాదగిరి, గునుగంటి వెంకటేశం, ఏషగోని మణి శంకర్, గుర్రం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

○ తండోపతండాలుగా తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు..

○ సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు..

○ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి..

○ వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. ప్రత్యేక నగదు పురస్కారం..





**ఖమ్మం రూరల్, జనవరి 12 (జనంసాక్షి):** తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

**అబ్బురపరిచిన సృజనాత్మకత**

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**విజేతలకు 'నగదు' కానుకలు**

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు.

ప్రథమ బహుమతి: లక్ష్మిప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణకుమారి,మద్ది మల్లారెడ్డి, అంబటి సుబ్బారావు, వెంపటి రవి,భూక్యా సురేష్ నాయక్, బానోత్ కిషోర్, రంజిత్ నాయక్, వెంకట నారాయణ, రామిశెట్టి రమేష్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

❑ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ❑ తండా పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలు గా గుర్తించాలి

❑ జి ఎల్ ఎస్ జాక్ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్







**టేకులపల్లి,జనవరి 12 (జనంసాక్షి):** గ్రామపంచాయతీల అభివృద్ధితోనే దేశాభివృద్ధికి సంకేతం అని, గ్రామపంచాయితీ అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామపంచా యతీలైన తండాలు మరింతగా అభివృద్ధి పరచాలంటే తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని,తండా పంచాయితీలను రెవిన్యూ పంచాయితీగా గుర్తించాలని, ఏజెన్సీ చట్టాలను,జిఓ 3 స్థానంలో కొత్త జిఓ రావడంలో సర్పంచ్ లు భాగస్వామ్యం కావాలని జి ఎల్ ఎస్ జాక్ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జి.ఎల్.ఎస్ జెఏసి) ఆధ్వర్యంలో ఘనంగా గిరిజన లంబాడి సర్పంచ్-ఉప సర్పంచ్ ల సన్మాన మహోత్సవ అభినందన సభ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కునంలేని సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో స్థానిక సంస్థల్లో గిరిజనుల (లంబాడి)సర్పంచులు, ఉప సర్పంచ్లుగా విజయం సాధించిన వారందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనంనేని మాట్లాడుతూ నూతన సర్పంచ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి సర్పంచ్ లు తండాల అభివృద్ధికి కృషి చేయాలని దేశ సమాగ్రా భివృద్ధిలో కీలక పాత్ర పోషించి గ్రామపంచాయతీలో పాలుపంచుకోవాలని ,ప్రతి సమస్యను దగ్గరుండి సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కోరారు.ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ జాక్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన చట్టాలైన పెస చట్టం పరిరక్షణ ఏజెన్సీలో 100 % రిజర్వేషన్ల విద్యా ఉద్యోగాల్లో గిరిజన్లో వాటా వారికి చెందేలాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీ లోని యువత గంజాయికి బానిస కాకుండా చూడాలని గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాష, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేష్ నాయక్,జాక్ సెక్రటరీ జనరల్ రమేష్,న్యాయవాది బానోత్ రమేష్ నాయక్,వైస్ ఛైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్, మాలోత్ విగ్నేష్ నాయక్, లాకావత్ వెంకటేశ్వర్లు, బట్టు జుంకీలాల్ నాయక్ , బోడా లాలు నాయక్ గుగులోతు కృష్ణ నాయక్, భూక్యా వెంకట్ నాయక్, వాంకుడోత్ హథీరాం నాయక్, జీ .శ్రీనివాస్ నాయక్, జేఏసీ అధికార ప్రతినిధులు రవి రాథోడ్ ,లావూరి శ్రీనివాస్ నాయక్, చుంచుపల్లి మండలం మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి బాయి, బాదావత్ సీతారాం,ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, జి ఎల్ ఎస్ - జేఏసీ కోశాధికారి మంగీలాల్ నాయక్, జనరల్ సెక్రటరీ మోహన్ నాయక్, గుగులోతు దేవిలాల్ నాయక్, జాక్ ప్రధాన కార్యదర్శులు నునావత్ రాంబాబు నాయక్ ,సురేష్ నాయక్, దుర్గాప్రసాద్ నాయక్, నూనావత్ బాలాజీ నాయక్, బర్మావత్ హరి నాయక్, జరుపులా లచ్చు నాయక్, భూక్య లక్ష్మణ్, బిచ్చ నాయక్ , నాగేశ్వరరావు పాడియా, ఉపేందర్ నాయక్,జాయింట్ సెక్రటరీలు భూక్యా శ్రీను, భానోత్ సేవ్య నాయక్, బానోతు కిషన్ నాయక్, మాలోత్ బాలు, వంకుడోత్ రమేష్ బాబు, ధరావత్ నాగరాజు నాయక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలు శీను నాయక్, బాలు నాయక్, సక్రూ నాయక్, లావుడియా పూర్ణ నాయక్, శ్రీనివాస్ నాయక్,రాజ్ కుమార్ నాయక్,రాంసింగ్ నాయక్,సురేష్ నాయక్, బాబురావు నాయక్, రూప్ల నాయక్, భట్టు హుస్సేన్ నాయక్, అనిల్ నాయక్, మీడియా సెక్రెటరీ పూర్ణచంద్ర నాయక్, వినోద్, నాగరాజు నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది లంబాడి సర్పంచులు, ఉపసర్పంచ్లు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

కాలం అవినాష్, కోదాడకు చెందిన రవీంద్ర లు మొదటి బహుమతి సాధించారు. మొదటి బహుమతి సాధించిన వీరికి పది వేలు నగదు జ్ఞాపకలను నిర్వాహకులు అందజేశారు. ఈ జంట ఇటీవల ఉమ్మడి జిల్లాలో జరిగిన పలు షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ బహుమతి సాధించిన అవినాష్ ను హుజూర్ నగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు అభినందించారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు..

**వెంకటరమణ సేవా సమితి ఆధ్వర్యంలో**



**బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీ గాంధీ నగర్ కాలనీలో వెంకటరమణ సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులు ముత్తూట్ ఫిన్ కార్ప్ భద్రాచలం వారు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా భద్రాచలం బ్రాంచ్ మేనేజర్ ఎల్ రవి వారి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆడపడుచుకు, చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద పండుగ సంక్రాంతి పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ అంగరంగ వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో దాసరి వెంకట రమణ, భూక్య చిరంజీవి, చుక్కపల్లి బాలాజీ, దార్లబేబీరాణి, కోడిరెక్కలరంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**టేకులపల్లి,జనవరి 12(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని బేతంపూడి రెవెన్యూ గ్రామ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు,సులానగర్, కోయగూడెం, చింతలంక గ్రామపంచాయతీలోని రైతులు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'ఫార్మర్ ఐడి' రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, వ్యవసాయ విస్తరణాధికారి శ్రావణి రైతులకు విజ్ఞప్తి చేశారు. పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ చాలామంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని, ఈ రిజిస్ట్రేషన్తో పీఎం కిసాన్, ఇతర ప్రభుత్వ పథకాలు పొందేందుకు తప్పనిసరని తెలిపారు. పైన పేర్కొన్న గ్రామపంచాయతీలోని రైతులు మీ ఉప సర్వే నంబర్ లో రైతు రిజిస్ట్రీలో నమోదు కాలేదని, దయచేసి వీలైనంత త్వరగా మీ సమీప మీ?సేవ కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణ అధికారి(ంఇూ) ని సంప్రదించాలని తెలిపారు.బేతంపూడి రెవెన్యూ గ్రామ పరిధి లోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్, కోయగూడెం, చింతలంక గ్రామ పంచాయతీ రైతులు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'ఫార్మర్ ఐడి' రిజిస్ట్రేషన్ చేయించుకొవడానికి మంగళవారం(13-1-26) ఉదయం 9.00 గంటలకు ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికకు రాగలరని తెలిపారు. రెవిన్యూ పరిధిలో ఉన్న రెవిన్యూ పట్టా పొందిన ప్రతి రైతు కూడ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలన్నారు. మీకు కింద చూపించబడిన మేసేజ్ ఒస్తే ఏ ఈ ఓ దగ్గరికి ఒచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవలెను.రిజిస్ట్రీ చేస్కున్న రైతులకు మాత్రమే పి ఎం కిసాన్ డబ్బులు పడతాయన్నారు.

**కావాల్సిన పత్రాలు**

1. రెవిన్యూ పట్టా జిరాక్స్,
2. ఆధార్ కార్డు జిరాక్స్,
3. ఆధార్ కార్డుకి లింకు ఉన్న మొబైల్.

## విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే సంకల్పం

### ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**చౌటుప్పల్ జనవరి 12(జనంసాక్షి)** విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే తమ సంకల్పమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని జై కేసారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉపసర్పంచ్ బోదాసు వెంకటేష్ స్వాతి ఇ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు.కాగా స్పందించిన ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సోమవారం పాఠశాల ఆవరణలో వంటగది నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో, అది తయారయ్యే వాతావరణం కూడా అంతే ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. సామాజిక బాధ్యతగా మా ఫౌండేషన్ తరపున ఈ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో వంటగది లేని విషయాన్ని తెలియజేయగానే, రూపాయి ఖర్చు లేకుండా తామే నిర్మిస్తామని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్,పాలమాకుల రాకేష్, భీమిడి సందీప్, బోదాసు నరేష్, బండమీది యాదగిరి, బోదాసు నరసింహ, వనం విజయ్ కుమార్, మాధగోని యాదయ్య, దొడ్డి గణేష్, తుపాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం

### జెఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభం



**సూర్యాపేట (జనంసాక్షి):** క్రీడలతో శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బీజేపీ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ కలెక్టరేట్ రోడ్డులో జెఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. క్రీడల్లో ఒక్కరు గెలుపు ఓటమిలను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని,ఈ స్టేడియంలో రెండు గంటలకు ఉదయం 900 రూపాయలు,రాత్రి 1100 అని, మూడు గంటలకు ఉదయం 1300 రూపాయలు, రాత్రి సమయంలో 1600 అని ఈ అవకాశాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు నేరెళ్ల మధు గౌడ్, సలిగంటి నాగయ్య, సలిగంటి ఉప్పలయ్య, నిమ్మనగోటి వెంకట్, రవీందర్, సత్యం, నరేష్, మధు, సత్యం, పోలగాని ఉపేందర్, ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డెయిరీ చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపిన మల్లారెడ్డి



**రామన్నపేట, జనవరి 12 (జనంసాక్షి):** మదర్ డెయిరీ చైర్మన్ గా నియమితులైన మందడి ప్రభాకర్ రెడ్డి ని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పున్న జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే సంకల్పం

### ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**చౌటుప్పల్ జనవరి 12(జనం సాక్షి)** విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే తమ సంకల్పమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని జై కేసారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉపసర్పంచ్ బోదాసు వెంకటేష్ స్వాతి ఇ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు.కాగా స్పందించిన ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సోమవారం పాఠశాల ఆవరణలో వంటగది నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో, అది తయారయ్యే వాతావరణం కూడా అంతే ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. సామాజిక బాధ్యతగా మా ఫౌండేషన్ తరపున ఈ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో వంటగది లేని విషయాన్ని తెలియజేయగానే, రూపాయి ఖర్చు లేకుండా తామే నిర్మిస్తామని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముందుకు రావడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్,గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్,పాలమాకుల రాకేష్, భీమిడి సందీప్, బోదాసు నరేష్, బండమీది యాదగిరి, బోదాసు నరసింహ, వనం విజయ్ కుమార్, మాధగోని యాదయ్య, దొడ్డి గణేష్, తుపాకుల సాయి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన జర్నలిజంతోనే మెరుగైన సమాజం

○ జర్నలిజంలో మూడు దశాబ్దాలుగా అక్షర పోరాటం ○ మూడు దశాబ్దాలుగా జర్నలిజంలో సేవలందిస్తున్న గాదె గిరిధర్ రావు ○ సీనియర్ పాత్రికేయులు గాదె గిరిధర్ రావుకు ప్రముఖుల అభినందనలు ○ జర్నలిజంలో 28 ఏళ్ళు పూర్తి చేసుకున్న సీనియర్ పాత్రికేయులు గాద గిరిధర్ రావు






**కొండమల్లేపల్లి, జనవరి 12 (జనంసాక్షి):** కలంను వెలుతురులా ఉపయోగించి అక్షరాలతో ఉద్యమాలను నడిపించి సమాజానికి మేలు చేస్తూ సమాజంలో అన్యాయం అసమానతలు అవినీతి అక్రమాలు వంటి వాటిపై పోరాడటానికి ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అక్షరాలను సాధనంగా ఉపయోగించడం ఆయనకే సాధ్యం. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని సమాజంలోని సమస్యలను వెలికి తీసి పోరాడుతూ అయన కలం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆయన కథనాల ద్వారా సామాన్య ప్రజానీకానికి చేరవేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉంటూ జర్నలిజానికే వన్నెతెచ్చిన సీనియర్ పాత్రికేయులు ఆయన మాటల కంటే చిరునవ్వుతోనే సమాధానమిచ్చే సౌమ్యులు ప్రజలందరూ ఆత్మీయంగా అభిమానించే అందరివాడు టీయూడబ్ల్యూజే ఐజేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు. పాత్రికేయ రంగంలో 28 ఏళ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 29వ సంవత్సరంలో అడుగుపెట్టి పాత్రికేయ రంగంలో తన సుదీర్ఘ సేవలందిస్తున్న సీనియర్ పాత్రికేయులు గాదె గిరిధర్ రావుకు తమ ఆత్మీయులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు, జర్నలిస్ట్ యూనియన్ సంఘాల నేతలు, స్థానిక మీడియా మిత్రులు, వివిధ పత్రికలలో పనిచేస్తున్న పాత్రికేయులు, వివిధ సంఘాల అసోసియేషన్ ముఖ్య నాయకులు, కవులు, కళాకారులు, వివిధ శాఖల అధికారులు మూడు దశాబ్దాలుగా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న సీనియర్ పాత్రికేయులు గాదె గిరిధర్ రావుకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా రంగంలో అంకిత భావంతో పనిచేస్తూ వార్తా సేకరణ, విశ్లేషణ, రచన సమాజంలో ఉన్న చెడులను వెలికితీస్తూ ప్రభుత్వాల దృష్టికి చేరవేస్తూ సమస్యలపై పరిష్కారం వచ్చేదాకా నిరంతరంగా వార్తా కథనాలు ప్రచురిస్తూ పాత్రికేయ రంగంలో 29 ఏళ్ల సుదీర్ఘ అనుభవం అంటే అంత ఆషామాషి కాదు. తన జీవితాన్నే పణంగా పెడుతూ నిరంతరం అక్షరాలతో పోరాడుతూ తన కథనాల ద్వారా ప్రజలకు, యువతకు ఏదో ఒక మంచి సమాచారం అందించాలనే తపన తాపత్రయం అనుభవం ఓపిక జర్నలిజంలో అతి కొద్ది మందికే సాధ్యమవుతుంది.అందులో మన గాదె గిరిధర్ రావు ఒకరు. పాత్రికేయ రంగంలో ఆయన అనుభవం విశ్వసనీయతకు నిదర్శనం. గత 29 సంవత్సరాల నుండి జర్నలిస్టు సంఘాలు, రాజకీయ నాయకులు, రాష్ట్ర ఉన్నతాధికారులు, గొప్ప నిపుణులతో బలమైన పరిచయాలు ఆత్మీయ సంబంధాలు ఉండేవి. మూడు దశాబ్దాలుగా పత్రికా రంగంలో ఒక స్థిరమైన గౌరవప్రదమైన ఉన్నతమైన స్థానాన్ని వారు సంపాదించుకున్నారు. బలమైన తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా పాత్రికేయ రంగంలో విలువలను పెంపొందించాలనే జర్నలిజాన్ని, పాత్రికేయులను ప్రోత్సహిస్తూ కమ్యూనికేషన్ మీడియా ద్వారా సమాజానికి సహాయపడే విధంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా వార్త కథనాలు ప్రచురించేవారు. మార్పుతో కూడిన జర్నలిజంతోనే జర్నలిస్టులకు మనుగడ ఉంటుందని జర్నలిస్టుల మనోభావాలను గుర్తించి జర్నలిస్టులందరికీ సహాయపడేవారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భరోసా, జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ లాంటి ఎన్నో వెసులుబాటులు జర్నలిస్టులకు అందించారు. ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల గురించి జర్నలిస్టు కుటుంబాల ఆర్థిక అభివృద్ధిపై ఎన్నో సభలు సమావేశాలు నిర్వహించి ప్రోత్సహించారు. నిరంతరం పాత్రికేయరంగంలో చురుకుగా పనిచేస్తూ సంచలనాత్మకంగా వార్తలు ప్రచురిస్తూ స్పష్టమైన నిర్దిష్టమైన పదజాలంతో ప్రజలందరి ఆధారాభిమానాలు చూరగొంటూ పాత్రికేయరంగంలో 28 ఏళ్ళు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సీనియర్ పాత్రికేయులు గాదె గిరిధర్ రావుకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపిన తస్సా అధ్యక్షుడు పర్చావాదేవరావు, గుండ్లపల్లి వెంకటేశ్వరరావు, పత్రికా విలేకరులు ప్రజానాయకులు, ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



**చిలుకూరు,జనవరి 12(జనంసాక్షి):** భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న పురుడు పోసుకొని డిసెంబర్ 26 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా ఈ నెల 26న జరిగే శతాబ్ది ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖల కౌన్సిల్ సమావేశంను చేపూరి కొండలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించడంలో సిపిఐ కీలక పాత్ర పోషించందన్నారు. ఈ పోరాటంలో 4500 మంది ప్రాణాలు కోల్పోయారని ఇంతమంది ప్రాణాలు కోల్పోయిన నైజం నవాబ్ నుండి తెలంగాణను విముక్తి చేసుకొని భారత దేశంలో విలీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ పోరాట ఫలితంగా దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో ముందుకెళ్లిన భారత కమ్యూనిస్టు పార్టీ పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. యూపీఏ-వన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించి ఈ దేశంలో పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని తీసుకురావడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో లేకున్నా నిరంతరం పేద ప్రజల పక్షాన నిత్యం పోరాటాల ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను మెడలు వంచి పేదలకు దక్కవలసిన ప్రజాసంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో సిపిఐ అగ్రభాగంలో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 26న లక్షలాది మందితో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇట్టి బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వర్ రావు, దొడ్డ నాగేశ్వర్రావు, కొడారు శ్రీను, గుజ్జుల ముత్తారెడ్డి, పోలె బోయిన గంగాధర్, మల్లెపుంగు సూరిబాబు, పిల్లుట్ల కనకారావు, అనంతుల రాము, మాదాసు ప్రశాంత్, మాధవరపు కొండలు, కాటూరి అంకులు, కందుకూరి కృష్ణమూర్తి, తిరుమల్ రావు, కొండ రాములు, వీరస్వామి, దాసరాజు వీరబాబు, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.



## మదర్ డెయిరీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి సన్మానం

**రామన్నపేట, జనవరి 12 (జనంసాక్షి):** నల్లగొండ, రంగారెడ్డి మదర్ డెయిరీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మందడి ప్రభాకర్ రెడ్డి ని ఉత్తటూర్ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు కోళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ జెట్టి కృష్ణ, గ్రామ పాల సంఘం చైర్మన్ దాసరి లింగయ్య, నీలమ్మ, ప్యాడ్ సెక్రెటరీ జెట్టి కృష్ణ, జెట్టి రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## శివ స్వాముల సౌకర్యార్థం సేవ చేయడం నా అదృష్టం
## ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్ జనవరి 12(జనంసాక్షి)** శివ భక్తుల సౌకర్యార్థం సేవ చేయడం నా అదృష్టమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు.వలిగొండ రోడ్డులోని నూతన మోక్ష లింగేశ్వర స్వామి శివాలయాన్ని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సోమవారం దర్శించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివ స్వాములతో కలిసి భోజనం చేశారు. అనంతరం శివ స్వాములతో సమావేశమై, ఆలయ స్థితిగతులు, భక్తులకు ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ భక్తులకు నీడ కల్పించేందుకు షెడ్డు నిర్మాణం చాలా అవసరం ఉందన్నారు.ఏమాత్రం ఆలస్యం చేయకుండా,వెంటనే పనులు ప్రారంభించాలని ఇంజనీర్ను ఆదేశించారు.మరో 10 రోజుల్లో ఇక్కడ షెడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు.ఆధ్యాత్మిక కార్యకలాపాలకు ఇ ఎల్ వి ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిముల్లా శంకర్ గురు స్వామి,దేవాలయ చైర్మన్ వీరమల్ల దాసు,ముప్పిడి కృష్ణ,పిట్టల సదానందం,దోర్నాల గజేందర్, దేశగాని వెంకన్న, దోటి రమేష్, దొనకొండ రాజు, పురోహితులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాయినిగూడెం గ్రామంలో ముగ్గుల పోటీలు
## ప్రారంభించిన సర్పంచ్ గుండు రామాంజి గౌడ్



**గరిడేపల్లి (జనంసాక్షి)** మండలంలో రాయినిగగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బొడ్రాయి బజారు నందు ముగ్గుల పోటీలు బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బల్దూర్ సందీప్, గుండు అశోక్, ఒకటో వార్డు మెంబర్ కరుణాకర్, వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ సునీత, ఆరో వార్డు మెంబర్ గుండు నరసింహ, పదవ వార్డ్ మెంబర్ రాజు, ముగ్గుల కమిటీ మెంబర్స్ కోల సంధ్య, కోల నాగమణి, కోల సతీష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.





## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి
## మున్సిపల్ కమిషనర్కు యువత వినతి

**చండూరు జనవరి 12 (జనంసాక్షి)** చండూరు పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ... పట్టణ యువత ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన యువకుల ర్యాలీ, పట్టణ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ... మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం మున్సిపల్ కమిషనర్ను కలిసి తమ డిమాండ్లను వివరించారు. భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ఇందుకు మున్సిపాలిటీ తరపున స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భూతరాజు శ్రీహరి, శంకర్,పేర్ల గణేష్, దోటి కిరణ్ యాదవ్, పందుల సత్యం గౌడ్, వెంకన్న,శివ, రాము,ముడిగొండ ఆంజనేయులు,సముద్రాల వెంకన్న,అన్నపర్తి యాదగిరి, తడకమల్ల శ్రీధర్, చెనగాని శేఖర్ గౌడ్, చత్రపతి శివాజీ అభిమానులు ఈ ర్యాలీ, వినతి పత్రం సమర్పణలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లెపంగు ముత్తమ్మ మృతి బాధాకరం

**చిలుకూరు, జనవరి 12 (జనంసాక్షి):** మల్లెపంగు ఉపేందర్ అఖిఎ చిలుకూరు గ్రామ సహాయ కార్యదర్శి తల్లి ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అనారోగ్య కారణంతో మరణించినది. సిపిఐ నాయకులు వారి పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వర్ రావు, దొడ్డ నాగేశ్వర్రావు, కొడారు శ్రీను, గుజ్జుల ముత్తారెడ్డి, పోలె బోయిన గంగాధర్, మల్లెపుంగు సూరిబాబు, పిల్లుట్ల కనకారావు, అనంతుల రాము, మాదాసు ప్రశాంత్, మాధవరపు కొండలు, కాటూరి అంకులు, కందుకూరి కృష్ణమూర్తి, తిరుమల్ రావు, కొండ రాములు, వీరస్వామి, దాసరాజు వీరబాబు, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణ కోసం
# పోలీసు వినూత్న కార్యక్రమం

○మైక్ ద్వారా ప్రజలకు అవగాహన ○చైనామంజా పై పూర్తి నిషేధం
○ఎస్ఐ మోహన్ బాబు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణ, మండల గ్రామాలలో హుజూర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో అటోకు మైక్ అమర్చి పండుగల సందర్భంగా దొంగతనాల నివారణ, రోడ్డు ప్రమాదాల నిర్మూలనపై సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ మోహన్ బాబు ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగా సందర్భంగా ఇండ్లకు తాళం పెట్టి ఎక్కువరోజులు సొంత ఊర్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆటో పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. పండుగకు ఊరు వెళ్లేవారు విలువైన బంగారం, వెండి, నగదు లాంటి వాటిని ఇంట్లో ఉంచకూడదని బ్యాంకు లాఖరులో దాచుకోవడం మంచిది అని చెప్పారు. ఊరు వెళ్లే ముందు పక్క ఇంటి వారికి సమాచారం ఇవ్వాలని అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని సూచించారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి, పతంగులు ఎగరవేసేవారు చైనీస్ మాంజాను వాడకూడదని తెలిపారు. చైనా మాంజా విక్రయించిన, వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, మద్యం మత్తులో వాహనాలు నదపవద్దు, అతివేగంగా వాహనాలు నడపవద్దు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని సూచించారు. పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రజల రక్షణే పోలీసు ధ్యేయమని ప్రజలకు తెలిపారు.

## చలో ఇంద్ర పార్క్ తెలంగాణ నిరుద్యోగ
# కళాకారులంతా సిద్ధం కావాలి

### జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి



**గరిడేపల్లి (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష చలో ఇంద్ర పార్క్ ఈనెల జనవరి 20వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద పోరు దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమని ఉద్దేశించి సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులకు సంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని మరికొంతమంది కళాకారులు మిగిలి ఉండటంతో వారిని కూడా ఇప్పుడు ప్రభుత్వం గుర్తించి కళాకారుల సంస్కృతి సారధిలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల చేపట్టిన పోరుపోరు దీక్ష చలో ఇంద్ర పార్క్ పోరు దీక్షను ప్రతి ఒక్క నిరుద్యోగ కళాకారులు, కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్సీ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ శైలజ వర్చువల్ గా, జిల్లా కేంద్రం నందు జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహరావు ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ ను సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని అన్నారు. మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రెరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని అన్నారు. స్నాక్స్, పండ్లు అందించ బడునని,వయో వృద్ధులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ జిల్లా సంక్షేమ శాఖ, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, విద్యాసాగర్, హమీద్ ఖాన్, పెద్దిరెడ్డి గణేష్, తోట శ్యామ్ ప్రసాద్,గుండా రమేష్,రమాదేవి,





బైరు వెంకన్న, డాక్టర్ దుర్గాబాయి, శశిధర్, మీలా మహదేవ్, పొనుగోటి నిర్మల ,యూత్ రెడ్ క్రాస్ ఈశ్వర్ చంద్ర, పి.భాస్కర్, సౌమ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా డబ్బులు బాధితులకు అందజేత



**హుజూర్ నగర్, (జనంసాక్షి) :**
పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు నుండి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయల బీమా డబ్బులను సోమవారం హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, బ్యాంకు మేనేజర్ హర్ జ్యోత్ కౌర్, ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్ బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వనజా రాణి అనే బ్యాంకు కస్టమర్ సంబంధిత ఎస్ బి ఐ బ్యాంకులో అకౌంట్ కలిగి ఉండి ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకం కింద 420 రూపాయల బీమా పొందారు. ఇటీవల ఆమె మరణించడంతో నేడు రెండు లక్షల రూపాయలు బీమా వారి కుటుంబా నికి అందినట్లు తెలిపారు. ఈ పథకం సామాన్య ప్రజలకు, కార్మి క వర్గాల వారికి, దిగువ మధ్య తరగతి వారికి ఉపయోగపడుతుం దని ఇలాంటి పథకాలను బ్యాంకు వారు ప్రజల్లోకి తీసుకువెళ్లి అందరికీ ఇలాంటి పథకాలను తెలియజేసి ఇలాం టి పథకాలలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, ఇలాంటి పథకాలలో చేర్పించా లని కోరారు. చనిపోయిన వనజారాణి పొదుపు సంఘంలో సభ్యురాలు కావడంతో హుజూ ర్నగర్ మెప్మా అధికారులు కూడా వారి మరణానంతరం బీమా సొమ్ము వారి కుటుంబ సభ్యులకు అందే విధంగా సహకరించారని వారికి బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది, వరకాల రాము, వెంకీ, మెప్మా పర్సన్స్ సి ఓ సాయి కృష్ణ, సిఎల్ఆర్పి, రాజేశ్వరి , కనకదుర్గ, లక్ష్మి, నాగమణి, సుజాత, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎల్ఎఫ్ జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
విద్యారంగ అభివృద్ధిలో ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఘనంగా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు కూడా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.
పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం లక్ష్యంగా బోధించాలని సూచించారు.విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి గుణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు.ఈ విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులు తయారవుతారని తెలిపారు. ఉపాధ్యాయులు నిరంతరం తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ, కొత్త పద్ధతులను అలవర్చుకోవాలని అన్నారు.
అనంతరం టీపీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలు, గౌరవం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారులు సోమరాజ్, గోపాల్ దాస్, శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదాస్ కృష్ణ, కోశాధికారి డి.నాగమణి, సహాయ కార్యదర్శులు జి.రమేష్, రాజశేఖర్, కీత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి గుండా రమేష్ పూలమాలను వేయగా కుక్కడపు రామ్మోహన్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాస్ రెడ్డి లు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. స్వామి వివేకానంద ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకాలని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చదువుతో పాటు విలువలపై దృష్టి సారించి దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువకులు స్వామి వివేకానంద లాంటి వారి జీవిత చరిత్రలను తెలుసుకొని వాటికనుగుణంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పలువురు పుష్పాలను చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జునరావు, అంకతి అప్పయ్య, పి ఎస్ టి లక్ష్మారెడ్డి, ఎల్లావుల రాములు, కొండ హరీష్ గౌడ్, జక్కుల వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, గూడెపు శ్రీనివాస్, పాలకూరి బాబు, , మాశెట్టి అనంత రాములు, విశ్వకాంత్, ములకలపల్లి సీతయ్య, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్యాపేట (జనంసాక్షి):**



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి104ఏ రీజియన్ 6 రీజియన్ చైర్మన్ జూలకంటి నాగరాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, వంటల పోటలను రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు.సుధాకర్ విజన్ క్లబ్, వాసవికపుల్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే విధంగా ముగ్గులు వేశారు.కొందరు దేవతామూర్తులు,మహిళా శక్తిని తెలిపే ముగ్గులు వేశారు.ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను శ్రేష్ఠ హాస్పిటల్ వారు అందజేశారు.వంటల పోటీల విజేతలకు గండూరి షాపింగ్ మాల్ యజమాని గండూరి పావని కృపాకర్ అందజేశారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు శివసాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీ వారు బహుమతులు అందించారు.వాసవి వనిత క్లబ్ నుండి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, సన్ సిటి చపాతి సెంటర్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధాకర్ విజన్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మీలా వీరమణి వాసుదేవ్, ఐఈసి ఆఫీసర్ సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, ఐపీసీలు మిట్టపల్లి రమేష్, డిస్టిక్ ఇన్చార్జ్ గోసేవ కలకోట లక్ష్మయ్య, రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత, జోన్ చైర్మన్ బుద్ధ భానుతేజ, ఆర్పి చల్లా లక్ష్మయ్య, వంగవీటి రమేష్,జూలకంటి సంధ్య, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బుద్దా శ్రవణ్ కుమార్ గుప్తా, సుధాకర్ విజన్ అధ్యక్షులు వంగవీటి సుజాత, సెక్రటరీ పైడిమర్రి స్వప్న, కోశాధికారి తోట అనురాధ,వనిత క్లబ్ సెక్రటరి బేలిదే శ్రీలక్ష్మి,వాసవి వనిత క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ గుండా ప్రమిల, మిట్టపల్లి శ్రీదేవి, రాచకొండ జ్యోతి, శ్రీరంగం రాము, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**భువనగిరి, జనవరి 12(జనంసాక్షి)**
కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ పీ ప్రమోద్ కుమార్. గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, బెండ శ్రీకాంత్, వస్తువుల సాయి సంతోష్, కూర శీను, నర్సింగరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ప్రియాంక గాంధీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎంతో కృషి చేయాలని అటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసుకుంటూ రాబోయే 2029 లో దేశంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కావాలని ప్రతి ఒక్క కార్యకర్త కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి ప్రజా పాలన ప్రజల కొరకు నిత్యం ప్రజల మధ్యలే ఉన్న నాయకుడు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో చైర్మన్లు కౌన్సిలర్లు గెలుపు కొరకు చేసిన అభివృద్ధి పథకాలు సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ హౌస్ లోన్ 5 లక్షలు, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200యూనిట్లు కరెంటు బిల్లు మాఫీ, మరెన్నో సంక్షేమ పథకాలు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి గెలుపు బాటల ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాయకత్వంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో మున్సిపల్ కౌన్సిలర్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు.






### హాలియా మున్సిపాలిటీ

# ఓటరు జాబితాలు ఫైనల్

### కమిషనర్ రామ దుర్గా రెడ్డి

**హాలియా, జనవరి 12 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెలువరించిన నోటిఫికేషన్ ప్రకారం హాలియా మున్సిపాలిటీకి సంబంధించిన వార్డు వారీ ఫోటో ఓటరు జాబితాలను సోమవారం ఫైనల్‌గా ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రకటన తర్వాత ప్రజల నుంచీ వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించిన అనంతరం, తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్?2019లోని సెక్షన్ 195–ం, సంబంధిత నియమావళి ప్రకారం ఈ ఫైనల్ జాబితాలను సిద్ధం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు.ఫైనల్ వార్డు వారీ ఫోటో ఓటరు జాబితాలు ప్రజల పరిశీలనకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, నల్గొండ, సబ్–కలెక్టర్ కార్యాలయం, మిర్యాలగూడ,మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, హాలియా, తహసీల్దార్ కార్యాలయం, అనుముల మండలం క్రింది కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఓటు వివరాలు పరిశీలించవచ్చని కమిషనర్ సూచించారు.

## పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (జనంసాక్షి):** స్వామి వివేకానంద స్వామి జయంతి పురస్కరించుకొని, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఏం.యస్.ఎన్ బ్లెడ్ సెంటర్, ఉప్పల్ వారు రక్త దాన శిబిరం నిర్వహించారు. పట్టణ యువకులు పెద్ద సంఖ్యలో రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగంధర్ ఉపాధ్యక్షులు రుద్ర చంద్ర ప్రకాశ్ ప్రధాన కార్యదర్శి ఆడేపు అరవింద్ సహాయ కార్యదర్శి అటిపాముల దర్మేందర్ కోశాధికారి సురపల్లి జగదీష్ కార్యవర్గ సభ్యులు మదినాల మహేష్, ముషం శ్రీనివాస్,చిలువేరు ఉదయ్, బొగ సాయి తేజ,బింగి భాస్కర్,యువజన సంఘం గౌరవ సలహారు దారులు సూరపల్లి రమేష్ ,భోగ స్వామి,వనం వెంకటేష్,గౌరవ అధ్యక్షులు సూరపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లే దారి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లారి రాజు**

**భువనగిరి, జనవరి 12 (జనంసాక్షి)** శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లే దారిలో జీనియస్ స్కూల్ నుండి గుడి వరకు ఇరువైపులా 5 ఫీట్ల రోడ్డు పనులను పరిశీలించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలవకుండా చూడాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు రోడ్డు పనులను వెంటనే చేయిస్తున్నందుకు ఆలయ కమిటీ తరఫున భక్తులతో తరఫున ఆలయ చైర్మన్ కొల్లు రాజు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## అంజిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం..



**కనగల్లు, జనవరి 12 (జనంసాక్షి)** పగిడిమర్రి మాజీ సర్పంచ్ సుంకి రెడ్డి అంజిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి అన్నారు. సోమవారం పగిడిమర్రి గ్రామంలో అంజిరెడ్డి 10 వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగన రెడ్డి మాట్లాడుతూ అంజిరెడ్డి సర్పంచిగా ఉన్న సమయంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను తన సమస్యగా గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేవాడని గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలం కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, మాజీ ఎంపీపీ కోయగూర అంజిరెడ్డిమాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, సుంకి రెడ్డి మధుసూదన్ రెడ్డి, అంజిరెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సంప్రదాయ కళలతో కళకళలాడిన విజ్ఞాన్స్ సంక్రాంతి వేడుకలు

### ✸తెలుగు సంస్కృతికి అద్దం పట్టిన సంబరాలు ✸ సంక్రాంతి అంటే రైతుల పండుగ
### ✸యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (జనంసాక్షి):** పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముందస్తు సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను చాటిచెప్పే రంగురంగుల రంగవల్లులు, సంప్రదాయ వంటకాలు, భోగి మంటలు, గాలిపటాల పోటీలతో యూనివర్సిటీ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. రైతుల పండుగే సంక్రాంతిఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ, సంక్రాంతి అంటేనే రైతుల పండుగని అన్నారు. పంట చేతికొచ్చిన ఆనందంతో రైతు లోకం ఉల్లాసంగా ఉండే పర్వదినమిదని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టత, శాస్త్రీయతను విద్యార్థులు గుర్తించి సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. పల్లె సంస్కృతి ప్రతిబింబం సంక్రాంతి పర్వదినాల్లో పల్లెటూళ్లు ఆహ్లాదకరంగా మారతాయని, జానపద కళలు, పగటివేషధారులు, గొబ్బెమ్మలు, రంగవల్లులు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. పిల్లల్లో సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో ప్రాంగణాన్ని అలంకరించారు. భోగి మంటలు వేసి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. చెరుకుగడలతో తోరణాలు కట్టి, పొంగళ్లు పొంగించారు. అనంతరం పతంగి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలను ఆహ్లాద వాతావరణంలో జరుపుకున్నారు. సంబరాల్లో ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.








### యువకులు క్రీడలలో

# రాణించాలి

### బిజెపి జిల్లా నాయకుడు కోర్ర నరేందర్ నాయక్..

**సంస్థాన్ నారాయణపురం. జనవరి 12.(జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన గుజ్జ గ్రామ క్రికెట్ జట్టుకి , వావిళ్ళపల్లి గ్రామ టీమ్ కు బిజెపి జిల్లా నాయకుడు కొర్ర నరేందర్ నాయక్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది, యువకులు క్రీడలలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించాలనే లక్ష్యం తో చిల్లాపురంలోనీ కొర్రతండలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ కూడా నిర్వహిస్తున్నానని తెలిపారు,యువత చెడు దారి పట్టకుండా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆటగాళ్లకు సూచించారు, వివేకానంద స్ఫూర్తితో యువకులు, జ్ఞానవంతులుగా ఉండాలన్నారు, సంస్థాన్ నారాయణపురం మండలంలోని యువకుల ఉన్నతికి నా వంతుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కొర్ర నరేందర్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వాయిలపల్లి మాజీ ఎంపిటిసి ఆత్కూరి రాములు,ఎలిజాల శ్రీను, చాడ శ్రీను, పగిళ్ల శ్రీకాంత్, కొర్ర శంకర్,సురేందర్, కరంటోత్ రమేష్,శోభన్, పరమేశ్ పాల్గొన్నారు,



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**బూర్గంపహాడ్ జనవరి 12 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పరిధిలో ఈరోజు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడూరి సుబ్రహ్మణ్యం, కామేశ్వర రావు, జాదువుల గోవర్ధన్, చుక్కపల్లి బాలాజీ, కారం సాయి కిరణ్, కోడెబోయిన రవి పటేల్, అంగోత్ సంతోష్, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.





టేకులపల్లి..



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో





కనగల్లు,



నూతనకల్





హాలియాలో





కొండమల్లేపల్లి



చండూరు



భువనగిరి..



నేరేడుచర్ల



## భాగ్యనగర్‌తండాలో పారిశుధ్య పనులు

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి సర్పంచ్ హిరాలాల్

**కారేపల్లి,జనవరి12(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచ్ బానోత్ హిరాలాల్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపుల చెత్త, పిచ్చి మొక్కలను జీపీ వర్కర్ల చేత తొలగింప చేశారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానికి గ్రామపంచాయతీ నుండి అన్ని విధాల సహకరిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించి చెత్త రోడ్డుపై వేసిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి పెంద్ర అనిల్ గ్రామపెద్దలు ఉన్నారు.

## వీబీజీ రామ్‌జీ వద్దు ఉపాధి గ్యారెంటీ కావాలి :వ్యకాస



**కారేపల్లి,జనవరి12(జనంసాక్షి) :**
పేదలకు ఉపాధీ దూరం చేసే వీబీజీ రామ్‌జీ వద్దని ఉపాధికి గ్యారంటీ ఇచ్చే ఈజీఎస్‌ను పునరుద్దించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం వ్యకాస ఆధ్వర్యంలో వీబీజీ రాంజీను రద్దు చేసి మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్దించాలని గ్రామపంచాయతీలో తీర్మానించాలని కోరుతూ కోమట్లగూడెం సర్పంచ్ ఎర్రిపోతు జయసుధ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా కేసగాని ఉపేందర్ మాట్లాడుతూ వామపక్ష మద్దతు కేంద్ర యూపీఏ – 1 ప్రభుత్వం 2005లో ఉపాధీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు పని దొరకడం ఆవాస ప్రాంతల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కి తూట్లు పొడిచి స్కీమ్ పేరుతో పేదలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం వార్డు సభ్యులు ఈసం వెంకటేశ్వర్లు, కేసగాని నీలిమ, కళ్యాణపు వెంకటేశ్వర్లు, నాగమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గాలిపటాల దుకాణాలలో పోలీసుల తనిఖీలు

### చైనా మాంజా విక్రయం వినియోగం వద్దు - ఎస్ఐ గోపి

**కారేపల్లి,జనవరి12(జనంసాక్షి) :**
కారేపల్లిలోని గాలి పటాల దుకాణాలలో కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆద్వర్యంలో పోలీసులు సోమవారం తనిఖీలు చేశారు.ప్రమాదకరంగా మారిన చైనా మాంజా విక్రయాలను పరిశీలించారు. ఎవరైనా విక్రయించినా వినియోగించినా వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై గోపి హెచ్చరించారు. సంక్రాతి పండుగ సందర్భంగా గాలి పటాలను ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనా మాంజా చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా మనుషులకు పక్షులకు, గాయాలు కావడం జరుగుతుందనీ అన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.





### చిలుకూరు సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బాదె లింగయ్య

**చిలుకూరు,జనవరి 12(జనంసాక్షి):**
మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 17 గ్రామాల సర్పంచులు సమావేశమై ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా పోలేనిగూడెం సర్పంచ్ బాదె లింగయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా శీతాలతండా సర్పంచ్ భానోతు కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దూదియాతండా సర్పంచ్ లావూరి రమాదేవి, గౌరవాధ్యక్షులుగా నారాయణపురం సర్పంచ్ మండవ జయమ్మను ఎంపిక చేశారు. ఈ సంధర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ కటకం వేణు



**గరిడేపల్లి( జనంసాక్షి) :**
మండలంలో పొనుగోడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామస్థాయి కబడ్డీ పోటీలను సర్పంచ్ కటకం వేణు, ఉపసర్పంచ్ అరవింద్ రెడ్డి మరియు మాజీఎంపీపీ కటకం ఆషా రమేష్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ వేణు మాట్లాడుతూ ఈ యొక్క కబడ్డీ పోటీలు గ్రామంలోని యువకులు మరియు పెద్దలు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని ఈ యొక్క ఆటలు శారీరక మానసిక దృఢత్వం అందించడంతో పాటు గ్రామ ప్రజల ఐక్యతను తెలుపుతాయని ఇలాంటి కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ గా నా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించుకొని మన ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేలపట్ల వెంకటేశ్వర్లు, ఏడుపాల సత్యనారాయణ రెడ్డి, సుందరి సురేష్, మండవ రవి కుమార్, బత్తిని మహేష్,దాతలు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలి

### ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



**చౌటుప్పల్ జనవరి 12 (జనంసాక్షి)**
సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందుండాలని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు.పట్టణ కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర కాలనీని సోమవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ కంఠమహేశ్వర కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కాలనీలో శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించు కోవడానికి కమిటీ హాల్ లేకపోవడం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించి, హాల్ నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణారెడ్డిని పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్నవారికి అవసరమైన మందులను మా సంస్థ ద్వారా ఉచితంగా అందించి వారి కోలుకోవడానికి సహకరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, కాలనీ ప్రెసిడెంట్ నోముల సత్తిరెడ్డి,మార్గం శివ కృష్ణ యాదవ్, అయితేగోని వెంకటేష్ గౌడ్, కడమంచి రాయికల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీ పనులను ప్రారంభించిన సర్పంచ్ బానోతు అనూష

**చిలుకూరు,జనవరి 12(జనంసాక్షి):**
మండల పరిధిలోని జానకినగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బానోతు అనూష ఆధ్వర్యంలో నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లెలు పరిశుభ్రంగా ఉంటే ఆ పల్లెల్లోనే ప్రజలు ఆరోగ్యంగా,సుభిక్షంగా ఉంటారని, మొక్కల పెంపకం అందరి బాధ్యతని అన్నారు. ఈ సంధర్భంగా కూలీలు ప్లాస్టిక్ సంచుల్లో మట్టిని నింపి విత్తనాలు విత్తే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాఘవేంద్ర (చిన్నోడు), పంచాయతీ కార్యదర్శి రజిత, ఫీల్డ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, వార్డ్ మెంబర్లు చంద్రకళా, స్వాతి, ఉపేందర్, నాయకులు అమృనాయక్, బి రాజేష్, బానోతు రవికుమార్, ఠాగూర్, పవన్ కళ్యాణ్, దేవేందర్, శ్రీకాంత్, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన శంకర్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన బాత్క శంకర్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకర్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టం కరుణాకర్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్, తాటి నరసింహ, కుక్క కుమార్, మోటె రాజు, భోగ నరసింహ, కడవేరు హనుమంతు, వంగూరి పాండు, కీర్తి సంజీవ్, గోరుకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా జడ్పీహెచ్ఎస్ కుడకుడ

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్యాపేట(జనంసాక్షి) :**
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ కుడకుడలో 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను సోమవారం ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు.నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.తమ విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్కిరెడ్డి, సత్యనారాయణరావు, నర్సిరెడ్డి, కృష్ణయ్య శెట్టి, కృష్ణారెడ్డి, రాజేందర్ రెడ్డి,నాటి విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

### మఠ్రిగూడ టౌన్ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్



**మఠ్రిగూడ, జనవరి 12 (జనంసాక్షి)**
యువత వివేకానందుడి స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మఠ్రిగూడ టౌన్ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మఠ్రిగూడ మండల కేంద్రంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి సర్పంచ్ పూలమాలవేసి నివాళు లర్పించారు.యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మఠ్రిగూడ టౌన్ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది అని ప్రమాద సమయంలో సరైన సమయంలో రక్తం దొరకక నిత్యం ఎంతోమంది మృతి చెందుతున్నారని, రక్తదానంపై అపోహలు వీడి యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలోమఠ్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్,పందుల రాములు గౌడ్,చెరుకు శ్రీరామ్ గౌడ్,యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై ప్రజల్లో అసంతృప్తి మొదలైంది

- స్థానిక ఎన్నికలే మార్పుకు నిదర్శనం
- పురపాలక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి జనవరి 12 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అందుకు ఇటీవల పంచాయతీ ఎన్నికలు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ పురపాలక కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేస్తాం, సమస్యల పరిష్కరిస్తాం అని మాయమాటలు చెప్పి గెలిచిన కాంగ్రెస్కు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పారని ఆరోపించారు. పురపాలక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పనిచేసి పురపాలక పీఠాన్ని దక్కించుకోవాలన్నారు. పార్టీలోనే ఉంటూ వెన్నుపోటు పొడిచే వారిని సహించేది లేదన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం చేనేత రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ లింగస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, కందడి భూపాల్ రెడ్డి, సీత వెంకటేశం, కోట మల్లారెడ్డి, పెద్దల చక్రపాణి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.